"కల్తీ"గాళ్లు..!

- రెచ్చిపోతున్న లిక్కర్ మాఫియా..
- ఖరీదైన మద్యంలో నాసిరకం మిక్సింగ్
- బార్లు,పబ్బుల్లో యథేచ్చగా దందా
- చూసీచూడనట్లుగా అధికారులు

హైదరాబాద్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త:
నగరంలోని కొన్ని మద్యం దుకాణాల్లో ఖరీదైన మద్యాన్ని దర్జాగా కల్తీచేస్తున్నారు. కంపెనీ,ఎక్సైజ్ శాఖ సీల్‌ను ఏ మాత్రం కదలించకుండా అందులోని మద్యాన్ని చాకచక్యంగా కొంత తీసి..ఆభాగాన్ని ఫీప్‌లిక్కర్‌లతో నీళ్లను కలిపి విక్రయిస్తున్నారు. ఖరీదైన మద్యం తాగుతున్నామని ఫీలయ్యే వారు ఇలాంటి కల్తీ మద్యం బారిన పడి ఆరోగ్యాన్ని డబ్బును కోల్పోతున్నారు. ఇటీవల నగర శివారు ప్రాంతాల్లోనే ఇలాంటి కేసులు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. వైన్‌షాపులు నిర్వహించే పర్మిట్‌రూములల్లో, బార్లు,పబ్బుల్లో ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. తాజాగా లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అయ్యప్ప సొసైటీ ప్రాంతంలో ట్రూప్స్ బార్ బార్‌లో కల్తీమద్యం కలుపుతుండగా ఎక్సైజ్‌పోలీసులు పట్టుకున్నారు. కూకట్‌పల్లికి చెందిన సత్యనారాయణ, పునిక్ పట్నాయక్ కలిసి బార్లకు ఖరీదైన మద్యం బాటిళ్ల సీల్ తీసి తక్కువ ధరలు కలిగిన మద్యాన్నికలుపుతున్నట్లుగా గుర్తించారు. రూ. 2690 ధర కలిసి జెమ్‌సన్ బాటిల్లో రూ.1000 ధర కలిగిన ఒక్స్‌మిత్ మద్యాన్ని కలుపుతూ వారు పట్టుపడ్డారు. ఈ సందర్భంగా కల్తీమద్యం నింపిన 75 బాటిళ్లను, 55 ఖాళీ బాటిళ్లను ఎక్సైజ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. అలాగే బార్‌ఓనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి మేనేజర్ వి. సత్యనారాయణ రెడ్డి బార్ పని చేసే ఉద్యోగి పునిత్ పట్నాయక్‌లపై కేసు నమోదు చేసి లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఏఈఎస్ జీవన్ కిరణ్ తెలిపారు.

మూతలు కొట్టేందుకు ప్రత్యేక సిబ్బంది..
మూతలు కొట్టడంలో నైపుణ్యం కలిగినవారు రూ. 600 విలువైన బాటిళ్ల నుండి మొదలుకొని ఖరీదైన బాటిళ్ల వరకు కల్తీ చేస్తుంటారు.అయితే బార్లలో ఐబి,ఓసి పుల్‌బాటిళ్ల నుండి మద్యాన్ని తీసి ఖరీదైన బాటిళ్లలోకలుపుతూ కల్తీకి పాల్పడుతున్నారు. మరికొన్ని బార్లలో ఏకంగా బాటిళ్లలో వేరే కంపెనీకి చెందిన మద్యం కాకుండా మినరల్ వాట ర్ కలుపుతూ యథేచ్చగా కల్తీకి పాల్పడుతూ మద్యం ప్రియులు జేబులకు చిల్లు పెడుతున్నారు. వైన్స్‌ల్లో మూతలు కొట్టే ఆనవాయితీ ఇటీవల కాలంలో బార్లకు ఎగబాకింది. అయితే నగర శివార్లలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకుంటున్నారు. రాత్రి సమయాల్లో ఇద్దరుచొప్పున మూతలు కొట్టేవిధుల్లో ఉంటున్నట్లు సమాచారం. కల్తీ చేసిన మద్యాన్ని చాలా చాకచక్యంగా మందు బాబులకు అంటగడుతున్నారు. మొదటిరౌండ్‌లో కోరుకున్న మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. రెండో రౌండ్ కోరితే ఒరిజినల్ లిక్కర్‌లో కొంత మొత్తాన్ని కల్తీచే స్తారు. మూడో రౌండ్‌కోరుకున్న వారికి దాదాపు కల్తీ మద్యం లేదా వేరేబ్రాం డ్‌లను సర ఫరా చేస్తు న్నారన్న ఆరోణలు వినిపి స్తున్నాయి.

ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమే కారణమా..!
కల్తీ మద్యం వ్యవహారాలను అరికట్టేందుకు తరుచుగా తనిఖీలు నిర్వహించాలి. వైన్‌షాపుల్లో మద్యం శాంపిళ్లు తీసి ల్యాబ్‌ల్లో పరీక్ష చేయించాలి. మరోవైపు నకిలీ మూతల తయారీదారులు, పంపిణీ దారులపై కఠినచర్యలు తీసుకోవాలి. అక్రమాలకు పాల్పడే మద్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.కానీ ఎక్సైజ్ శాఖలో ఈతరహా చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు, మూమూళ్ల వ్యవహారాలే ఈ నిర్లక్ష్యానికి కారణమేమోనన్న ఆరోపణలు వినిసిస్తున్నాయి.

పాకిస్తానీలను ఏరిపారేయాలి

- నగరంలో రెండొందల మందికి పైబడే - స్వదేశానికి రేపే చివరి గడువు

హైదరాబాద్, ఏప్రిల్25, ప్రభాతవార్తః
జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో పాకిస్థానీలను తరిమేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో అక్కడో ఇక్కడో అధికారికంగా, అనధికారికంగా ఎంతో మంది ఉన్నారు. ప్రస్తుతం ఎలాంటి అనుమతులు, బుజ్జగింపులేమి ఉండవు. ఏ రకమైన వీసా ఉన్నా..తిరుగు ప్రయాణానికి సిద్ధమవాల్సిందే... ఏదైన ఘటన ఉంటేనే పోలీస్ శాఖ వారిపై దృష్టిసారిస్తుంది. అయితే నగరంలో సుమారు రెండొందల మందికి పైగానే ఉన్నట్లు పోలీసులు రికార్డులు చెబుతున్నాయి. పాతబస్తీలోనే అధికసంఖ్యలో లేకపోరు. కేంద్రం ఆదేశాల మేరకు రేపు (ఆదివారం) చివరి గడువు విధించింది. పోలీసులు సైతం వారిని గుర్తించిందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఆరా తీస్తున్నారు.

ఎక్కడెక్కడ..ఏమేమి..?
పాకిస్తానీలపై ఇప్పటికే ఎక్కడెక్కడ ఉన్నారనేది పోలీసుల వద్ద డేటా సేకరించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల నుంచే వారిపై ప్రత్యేక నిఘా పెట్టడంతో పాటు వారి సంప్రదింపులు, సంభాషణలను సైతం పరిశీలిస్తున్నారు. అయితే కొందరు పోలీసుల కంటపడకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. ఆటూ పాస్‌పోర్టులు..ఇటూ పోలీస్ రికార్డులతో జాడలను తెలుసుకుంటున్నారు. ఇప్పటికే పాతబస్తీలోని ఆయా పీఎస్‌ల పరిధిలో పాకిస్తానీలకు పోలీసులు స్వదేశీ ప్రయాణంపై హెచ్చరిస్తున్నారు.

ఇప్పటికే పలువురిపై ఆరా..
పాతబస్తీ, రాజేంద్రనగర్, అత్తాపూర్‌తో పాటు ఆయా ప్రాంతాల్లో పోలీసులు పాకిస్తాన్లను గుర్తించి ఆరా తీసినట్లు పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. దిల్‌సుఖ్‌నగర్‌లోని బాబా సంస్థాన్, కోఠిలోని గోకుల్‌ఛాట్ బాంబు పేలుళ్ల ఘటనలతో రాబట్టిన విషయాలతో వేట మొదలుపెట్టారు.

జిహెచ్ఎంసి ఎన్నికలే బిజెపి టార్గెట్

-అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ
-బలంలో లేకపోయినా బరిలో నిలిచి ఓటమి
-కాంగ్రెస్-ఎంఐఎం-బిఆర్ఎస్ ఒక్కటేనని చెప్పేయత్నం

హైదరాబాద్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:
హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎందుకు పోటీ చేసింది..?బలం లేకపోయినా ఎందుకు బరిలో నిలిచింది..? చివరి వరకు బరిలో ఉండి ఎకగ్రీవం అయ్యే స్థానానికి ఎన్నికలు నిర్వహించేలా చేసింది. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో గెలవలేకపోయింది. దీంతో ఇప్పుడు నగర వ్యాప్తంగా ఇదే చర్చ జరుగుతుంది. ఈనేపథ్యంలో అసలు బిజెపి పోటీకి గల కారణాలను పరిశీలించగా ఎమ్మెల్సీకి బిజెపి పోటీ చేయడం వెనక జిహెచ్ఎంసి ఎన్నికలే టార్గెట్‌గా ఉన్నట్లు తెలుస్తుంది. దీని ద్వారా తనను తాను టెస్ట్ చేసుకోవడంతోపాటు... ప్రత్యర్థుల్ని దోషులుగా నిలబెట్టే ప్లాన్ ఉందని, అందుకే బలం లేకున్నా బరిలో నిలబడినట్లు తెలుస్తుంది. ఎమ్మెల్సీ బరిలో నిలిచిన నాటి నుంచి బిఆర్ఎస్,ఎంఐఎం, కాంగ్రెస్ ఒక్కటేనని ఆ రెండు పార్టీలు మజ్లిస్ మోచేతి నీళ్ళు తాగుతున్నాయని ఆరోపించారు. అలాగే డిపాజిట్ రాదని, ఓడిపోతామని తెలిసి కూడా గతంలో వివిధ ఎన్నికల్లో వాళ్ళు పోటీ చేయలేదా? ఇప్పుడు మాత్రం ఎందుకు చేయడం చెప్పాలని బిఆర్ఎస్,కాంగ్రెస్‌లను డిమాండ్ చేశారు. అయితే మరికొద్దిరోజుల్లో జరిగే జిహెచ్ఎంసి ఎన్నికల్లో హైదరాబాద్‌లో తామే బలమైన శక్తి అనే చెప్పేందుకు ఈఎత్తుగడ వేసినట్లు తెలిస్తుంది. బిఆర్ఎస్,కాంగ్రెస్‌లను టార్గెట్ చేస్తూ ఇప్పటికే హైదరాబాద్‌ను మజ్లిస్‌కు రాసిచ్చాయని ఆ రెండు పార్టీలు కలిసి రేపు ముఖ్యమంత్రి పదవిని కూడా కట్టబెట్టినా ఆశ్చర్యం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తుస్తూ ఆమూడు పార్టీలు ఒక్కటేనన్న భావన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రచారాన్ని ఉధృతం చేయడం ద్వారా... భవిష్యత్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటేస్తే అది ఖచ్చితంగా మజ్లిస్ పార్టీకి వేసినట్టేనన్న ఫీలింగ్ ప్రజల్లో తీసువచ్చేందుకు ప్లాన్ వేస్తున్నట్లు సమాచారం. అయితే జనంలో ఆఅభిప్రాయం బలపడకున్నా కనీసం చర్చ జరిగినా సరే... అది తమకు రాజకీయంగా ఎంతోకొంత ఉపయోగపడుతుందన్నది బిజెపి నమ్ముతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లయిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కార్పొరేటర్లతో సైతం మైండ్ గేమ్ ఆడింది బిజెపి మీరు మళ్ళీ కార్పొరేటర్‌గా గెలవాలంటే ఇప్పుడు మీరున్న పార్టీల వల్ల కాదని, ఈసారి జిహెచ్ఎంసి మాదేనని, ఇప్పుడు మేం చెప్పినట్టు విని బీజేపీ అభ్యర్థికి ఓటేస్తే... భవిష్యత్తో పార్టీ టిక్కెట్ మీకేనని పలువురు కార్పొరేటర్లతో మాట్లాడినట్లు సమాచారం.

పదవీవిరమణ రోజే పెన్షన్ పేమెంట్ ఆర్డర్ అందేలా చర్యలు

-ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్

హైదరాబాద్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:
వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న పెన్షన్, జిపిఎఫ్ ఫైనల్ విత్ డ్రాయల్ కేసుల సత్వర పరిష్కారానికి పెన్షన్ ఆదాలత్ నిర్వహించి పరిష్కరించడం జరుగుతుందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తెలంగాణ చందా పండిత్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అకౌంటెంట్ జనరల్ ఏఅండ్ఈ కలెక్టరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెన్షన్ అదాలత్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ డిజిటలైజేషన్ ప్రక్రియ ఆరు నెలల్లో పూర్తికానున్నదని ఆదిశగా పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్లు, జిపిఎఫ్ అందచేత లో ఏమైనా సందేశాలు ఉంటే అదాలాత్ లలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ పత్రాలు, సాధారణ భవిష్య నిధి పత్రాలు అందిన వెంటనే అట్టి పత్రాలను పరిశీలించిన పిదప మంజూరు ఉత్తర్వులు అందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలలో పదవి విరమణ పొందిన రోజే పెన్షన్ ఉత్తర్వులు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టమని ఆమె పేర్కొన్నారు. పెన్షన్ అదాలత్ ద్వారా పదవి విరమణ పొందిన ఉద్యోగుల పలు సమస్యలు, సందేహాలు ఏమైనా ఉంటే తెలపాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పింఛన్ ప్రభుత్వ ఉద్యోగుల హక్కు, పదవి విరమణ చేసిన రోజున ఉద్యోగులకు పెన్షన్ ఉత్తర్వులు అందేలా చూడాలని అన్నారు. అదేవిధంగా పెన్షన్ అదాలత్ ఏర్పాటు చేసి పెన్షన్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలోని శాఖాధికారులు ఉద్యోగులు పదవీ విరమణ చేసిన వారి యొక్క పెన్షన్ పత్రాలు, జిపిఎఫ్ ఫైనల్ పత్రాలు సత్వరమే క్రమ మార్గంలో ఏజీకి పంపించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లా అని అన్ని శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు అందుబాటులో ఉండటంతో పెన్షన్లకు సంబంధించిన ప్రక్రియలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఉద్యోగులకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, కోవిడ్ దృశ్య పెన్షన్ అదాలత్ లు చేపట్టలేదని తెలిపారు. పెండింగ్ లో ఉన్నటువంటి పెన్షన్ సమస్యలను పెన్షన్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు.అనంతరం ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో కలిసి పెన్షన్ మంజూరు పత్రాలు, జిపిఎఫ్ ఫైనల్ విత్ డ్రావల్ ప్రొసీడింగ్స్‌లను పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు అందజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ సోనార్కర్,డిటఏ జాయింట్ డైరెక్టర్ ప్రావీణ్య, వివిధ శాఖల అధికారులు, ఆడిట్ శాఖ అధికారులు కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ మంజూరు పత్రాలను అందిస్తున్న చందాపండిట్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

గృహకల్ప కాలనీకి నీటి కటకట

స్థానికులతో మాట్లాడుతున్న రామచంద్రనాయక్

నిజాంపేట్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజీవ్ గృహకల్ప కాలనీలో మున్సిపల్ వాటర్ మూడు రోజులకు ఒకసారి ఐదు రోజులకొకసారి ఒక డ్రమ్ము వాటర్ సరఫరా అవుతుంది. చాలీచాలని నీళ్లతో ప్రజానీకం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అయినా అటు అధికారులకు, ఇటు నాయకులకు కనీసం చీమకుట్టినట్టు చలనం కూడా లేదు. ప్రజల సమస్యను అర్థం చేసుకొని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రనాయక్ స్థానిక సమస్యల గురించి తెలుసుకొని సంబంధిత వాటర్ డిపార్ట్మెంట్ అధికారులను పిలిపించి కాలనీలో నెలకొన్న వాటర్ సమస్యని పరిష్కరించాలని నిజాంపేట్ మేనేజర్ హరితతో మాట్లాడడం జరిగింది. ఒక మనిషికి రోజుకు 130 లీటర్ నుండి 150 లీటర్ల నీరు సరఫరా కావాలి. కానీ కుటుంబ సభ్యుల్లో నలుగురు, ఐదుగురు ఉంటే మూడు నుండి ఐదు రోజుల వరకు ఒకే ఒక డ్రమ్ము అంటే 250 లీటర్లు నీరు ఐదు రోజులకు ఐదుగురికి ఏ రకంగా సరిపోతుంది ఒకసారి మీరే ఆలోచించండి అని ప్రశ్నించడం జరిగింది. వీకర్ సెక్షన్‌కి రావలసిన మంజీరా వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రైవేటు అపార్ట్మెంట్లో వారికి ఒక ట్యాంకర్ మూడు నుండి ఐదు వేల రూపాయలకు బొప్పున బయట పంపిస్తున్నారు తప్ప ప్రజానీకానికి గృహకల్ప కాలనీకి పంపించడం లేదు ఎంతవరకు కరెక్ట్ అని నిలదీయడం జరిగింది. కాలనీ ప్రజలకి సరిపడా నీరు ఇవ్వకపోవడం కాలనీ ప్రజలు చేసుకున్నటువంటి దురదృష్టమా? టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్‌కి ఓటేసిన అందుకు శాపము? ఇప్పటికైనా పై అధికారులతో మాట్లాడి అక్రమంగా ప్రవేట్ అపార్ట్మెంట్లకు ట్యాంకర్ల ద్వారా అక్రమ రవాణా ద్వారా తరలిస్తున్న నీటిని ఆపి పేద ప్రజలకు పంపియాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ట్యాంకర్ ద్వారా ఇక్కడ ఏ కాలనీలలో పేద ప్రజలకు ఫ్రీగా నీరు పోపిస్తున్నారో చూపియాలని డిమాండ్ చేయడం జరిగింది. మేనేజర్ హరిత సనుకూలంగా స్పందించిపై అధికారులతో మాట్లాడి ఈ రెండు రోజులలో మీకు సరిపడా వాటర్ సప్లై చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్తమ్మ, రాధమ్మ, తులసి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కృష్ణ ప్రధాన కార్యదర్శి చందు, రమేష్, కృష్ణవేణి, వెంకటేశ్వరమ్మ, వెంకన్న, కాలనీవాసులు ప్రజలు పాల్గొన్నారు.

హెచ్ఐసిసిలో 'భారత్ సమ్మిట్'

-విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త
హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరిగింది.వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతి,ప్రతిబింబించేలా కళాకారులు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో రాష్ట్ర సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.

బాలనగర్ ఎస్ఐ రామనారాయణ సస్పెండ్

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:
బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసుల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఎస్ఐ రామనారాయణ సస్పెండ్‌కు గురయ్యారు. బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళకి సంబంధించిన కేసులో ముగ్గురిపై అకారణంగా చేయి చేసుకున్న విషయమై ఎస్ఐ రామనారాయణపై ఆరోపణలు రావడంతో సైబరాబాద్ సీపీ అవినాష్ మెహంతి సస్పెండ్ చేశారు.

సస్పెండ్‌కు గురైన ఎస్ఐ రామనారాయణ

నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు అవార్డులు..రివార్డులు

హైదరాబాద్,ఏప్రిల్25, ప్రభాతవార్తః
డ్రగ్స్ పదార్థాల కట్టడికి హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం భిన్నశైలీలో దృష్టిసారించి డ్రగ్స్ ముఠాలను గుర్తించడం అభినందనీయమని నగర సీపీ సీవీ.ఆనంద్ అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అనంతరం నగదు పురస్కారాలు, ప్రశంసపత్రాలను అందజేశారు.ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కీలకమైన డ్రగ్స్ కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించారన్నారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ జీఎస్ డేనియల్ శాంతి, కె.శ్రీనివాస్‌లతో పాటు పలువురు సిబ్బందికి పురస్కారాలు ఇచ్చారు. విధుల్లో నిబద్ధత,నైపుణ్యతకు గుర్తింపుకు సాధించిన విజయాలని పేర్కొన్నారు.

అవార్డులు అందుకున్న సిబ్బందితో నగర సీపీ సీవీ.ఆనంద్

వృద్ధులే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

-9.8తులాల బంగారు ఆభరణాలు,ద్విచక్రవాహనం స్వాధీనం

బేగంపేట ఏప్రిల్ 25,ప్రభాతవార్త : వృద్ధ మహిళలు,ఇళ్లలో ఒంటరిగా జీవించే మహిళలు ,తలుపు తీసి ఉండే ఇళ్లే లక్ష్యంగా బంగారు ఆభరణాల దోపిడికీ పాల్పడుతున్న పేరుమోసిన పాపాని క్రాంతికుమార్(32)ను బేగంపేట పోలీసులు అరెస్ట్ చేసారు.నిందితుని వద్ద నుంచి రూ 8లక్షల విలువ చేసే 9.8తులాల బంగారు ఆభరణాలు,ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.శుక్రవారం బేగంపేట పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి,ఇన్స్‌పెక్టర్ బి.ప్రసాదరావు,డిఐ మదన్‌మోహన్‌రెడ్డి లతో కల్సి ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ దొంగతనం వివరాలను వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి మధురానగర్‌కు చెందిన పాపాని క్రాంతి కుమార్ ముందు చిన్న చిన్న వ్యాపారాలు చేస్తుండేవాడు.ఇదే సమయంలో అతను జల్సాలకు అలవాటుపడి చోరీలు చేయడం మొదలు పెట్టాడు.హైదరాబాద్ పాటు తిరుపతి ప్రాంతాల్లో 14సంఘటనలలో ఇళ్లలో దొంగతనాలు,చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు.జైలుకు వెళ్లి వచ్చి తిరిగి చోరీలు చేయడం ప్రారంభించాడు. చిలకలగూడా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీ చేసిన ఒక ద్విచక్రవాహనం పై బస్తీలు,కాలనీలు అపార్ట్‌మెంట్లు ఉన్న ప్రాంతాల్లో తిరుగుతూ వృద్ధ మహిళలు,ఒంటరిగా ఇళ్లలో ఉండే వారిని లక్ష్యంగా చేసుకుని చోరీలు చేయడం చేసేవాడు.ఒంటరిగా ఉండే వారి వద్దకు వెళ్లి ఇల్లు కిరాయికి కావాలంటూ అడిగినట్లు నటించి చోరీలు చేసేవాడు.తలుపులు తీసి ఉన్న మహిళలు ఒంటరిగా ఉండే ఇళ్లలోకి చోరబడి వారి మెడల్లోని బంగారు గొలుసులు తెంచుకుని పరారయ్యేవాడు.ఈ నెల 17వ తేదీన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మయూరి మార్గ్‌లో ఒక ఇంట్లోకి ప్రవేశించి నిద్రిస్తున్న కమల అనే మహిళ మెడలో నుంచి బంగారు గొల్సు తెంచుకుని పరారయ్యాడు. 19వతేదీన మారేడు పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో 75సంవత్సరాల మహిళను ఇల్లు అద్దెకు కావాలంటూ అడిగినట్లు నటించి ఆమె మెడలోని 5తులాల గొల్సు తెంచుకుని పారిపోయాడు.ఈ నెల 16వతేదీన చిక్కడ పల్లి వివేక్ నగర్‌లో ఒక అపార్ట్‌మెంట్ ముందు పార్కు చేసిన ద్విచక్రవాహానాన్ని దొంగిలించుకుపోయాడు.నిందితుడిని పట్టుకునేందుకు మొత్తం 300సీసీ కెమేరాలను వివిధ ప్రాంతాల్లో పరిశీలించారు.వివిధ పోలీసుస్టేషన్లకు సంబంధించిన స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి నిందితుని కోసం గాలింపు చేసారు.ఎట్టకేలకు నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ 8లక్షల విలువైన బంగారు ఆభరణాలను,ఒక బైకును స్వాధీనం చేసుకున్నారు.ఎవరైనా అనుమానిత వ్యక్తులను గుర్తిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

చైన్ స్నాచింగ్ వివరాలు వెల్లడిస్తున్న ఉత్తర మండలం డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్.

విశ్వనాథుల పుప్పగిరి రాసిన కవిత్వ 'రేవనాలు' ఆవిష్కరణ

రేవనాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సురేంద్రరాజు

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: విశ్వనాథుల పుప్పగిరి రాసిన కవిత్వ 'రేవనాలు' పుస్తకాన్ని ప్రముఖ కవి, విమర్శకుడు డా.అంబటి సురేంద్రరాజు శుక్రవారం ఉదయం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నీల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సహజ కవి, ఫార్మా సిటి బాధితుడు రైతు నారాయణ, సురేంద్ర రాజు, రాచకొండ రమేష్, నరేష్‌కుమార్ సూఫీ, ఇంద్రపాల శ్రీనివాస్, మోహన్ భైరాగి, పుస్తక రచయిత విశ్వనాథుల పుప్పగిరి తదిత రులు మాట్లాడారు. తాము ఏవైతే బాధలు అనుభవిస్తున్నామో అవే అంశాలను సరిగ్గా కవిత్వీకరించడం గోప్ప విషయమన్నారు. తమ పక్షాన ప్రభుత్వపై తిరుగుబాటు కవిత్వం రాసిన పుప్పగిరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ నాయుడు, తంగెళ్లపలి కనకాచారి, రాజబాపు, జంపాల ప్రవీణ్ పాల్గొన్నారు.

వరంగల్ సభకు తెలంగాణ ప్రజలు వెళ్ళవద్దు
- ఉద్యమకారుల జెఎసి సూచన

సమావేశంలో ప్లకార్డులను విడుదల చేస్తున్న సుల్తాన్ యాదగిరి

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల ఆకాంక్షల ను, అమరుల ఆశయాలను తుంగలో తోకి లక్షల కోట్లు దిగమించిన సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బహి రంగ సభకు తెలంగాణ ప్రజలు ఎవరు వెళ్లరాదని తెలంగాణ ఉద్య మ కారులు జెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్లకార్డులు విడుదల చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ విఫలం చెందారని, అందువల్లనే ప్రజలు గత ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారులపై ఉద్యమంలో పెట్టిన కేసుల గురించి ఆయన నోరుమెద పలేదని, బలిదానాలు చేసిన కుటుంబాలను పరామర్శించలేదని, అలాంటప్పుడు సభకు ఎందుకు వెళ్ళాలని వారు ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు, పదివేల ఎకరాల భూమిని దోచుకున్నదని, రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారని వారు ఆరోపించారు. ఆయన ఆస్తులపై సిబిఐచే న్యాయ విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆచార్య రామకృష్ణారెడ్డి నిర్యాణం పట్ల తెలుగు విశ్వవిద్యాలయం సంతాపం

నాంపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : పద్మశ్రీ ఆచార్య బండి రామ కృష్ణారెడ్డి గొప్ప భాషా శాస్త్ర నిపుణుడుగా దేశంలో ప్రసిద్ధులని, గిరిజన భాషల మీద అపారమైన పరిశ్రమ చేసిన శాస్త్ర పరిశోధకు డని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఆయన నిర్యాణంపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఎడింబర్గ్‌లో పిహెచ్‌డి చేసి 1977లో ఉష్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడుగా చేరిన రామ కృష్ణారెడ్డి ఉష్మానియా భాషాశాస్త్రకు దేశవ్యాప్తంగా కీర్తిప్రతిష్టలు తీసుకొచ్చారి, తర్వాత తెలుగు విశ్వవిద్యాలయంలో భాషాభివృద్ధి శాఖలో ఆచార్యులుగా, శాఖ అధ్యక్షుడుగా, నిర్వహణ మండలి స భ్యుడుగా, రిజిస్ట్రార్‌గా పనిచేసి తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధి కి చేసిన సేవలు మరువలేనివని గుర్తుచేశారు. ద్రావిడ భాషలపట్ల ముఖ్యంగా గిరిజన భాషలపట్ల ఆయన చేసిన సేవలకు భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించడం ఆయన భాషాశాస్త్రానికి చేసిన అనితర కృషికి నిదర్శనమని నిత్యానందరావు అన్నారు. అం తటి ఆచార్య బండి రామకృష్ణారెడ్డి నిర్యాణానికి యావత్ తెలుగు విశ్వవిద్యాలయం సంతాపాన్ని తెలియజేస్తున్నదని పేర్కొన్నారు.

సమ్మక్క-సారక్క జాతరలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ
-ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

బిఆర్ఎస్ రజతోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

వరంగల్, ఎల్కతుర్తి వేదికగా జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ సమ్మక్క-సారక్క జాతరలా జరగబోతుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు.శుక్రవారం గోల్నాక ఎమ్మెల్యే కార్యాల యంలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్కతుర్తి మట్టిని ముట్టు కోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందని అన్నారు.బిఆర్ఎస్ సభకు జాతరలా కదులుతున్న జనాన్ని చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. సమ్మక్క-సారక్క జాతరను తలపించేలా సభ ఉంటుందని వెల్లడించారు. సభ కచ్చితంగా విజ యవంతం అవుతుందని, లెక్కకు మించి జనం వస్తారని తెలిపారు. నగరంలోని ప్రతి బస్తీ నుంచి ప్రజలు సభకు వస్తారని అన్నారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సదస్సు

ప్రసంగిస్తున్న వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు

చిక్కడపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: విద్యానగర్ లోని వివేకానం ద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా ప్రభుత్వ పాలన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సును నిర్వహించారు. సదస్సుకు డా . పి. పద్మజ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ప్రభు పాల్గొని ప్రసంగించారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచా యతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదాను కల్పించి 1993 ఏప్రిల్ 24 నుండి అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ వ్యవస్థ ఏర్పాటు కావడం వల్ల దేశంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, మూడంచల పంచాయతీ రాజ్ వ్యవస్థ వలన ప్రజాస్వామిక వికేంద్రీకరణ జరిగి స్థానిక సంస్థల అభివృద్ధికి దోహద పడిందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పాలనా శాఖ ఆచార్యులు ఏకు తిరుపతి, వైస్ ప్రిన్సిపల్ వెంకట్ ఈశ్వర్ , అటానమస్ కోఆర్డినేటర్ డా. రాజశేఖర్ అధ్యాపకులు డా. ఎస్. రమా దేవి, శ్రీమతి అనసూర్య , డా.హరికిషన్, డా .జూ. యాదవ్, డా. మల్లికార్జున్, డా.సిద్ద జగన్ మోహన్.డా.సుభాష్ రెడ్డి, బిఎ, బికా మ్, బిఎస్‌సి విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

కొవ్వొత్తుల నిరసన తెలుపుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతున్న ప్రముఖులు

మౌనం పాటిస్తున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, బిఆర్ఎస్ శ్రేణులు

క్యాండిల్ వెలిగించి నివాళులు అర్పిస్తున్న స్కంద హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ మృతులకు నివాళి

కెపిహెచ్‌బి రోడ్ వన్‌లో...

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: పహల్గమ్ పర్యాటకులపై జరిగిన దాడికి నిరసనగా చత్రపతి ధర్మరక్షణ సేన కర్ర వేణుగోపాల ఆధ్వర్యంలో కెపిహెచ్‌బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం నుంచి రెమిడీ హాస్పిటల్ వరకు కొవ్వొ త్తుల నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, కాల్పులు జరిపిన ముష్కరుల దిష్టిబొమ్మను దహ నం చేసి, కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రవాదుల దాడులలో మృతి చెందిన పర్యాటకులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ మాధ వరం కాంతారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మ య్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువకులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట డివిజన్‌లో..

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లోని సాయిబాబా కళ్యాణ మండ పంలో నిర్వహించిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజ తోత్సవాల వేడుకల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పహల్గావ్ ఉగ్రదా డిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరు తూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా అన్ని మతాల వారు సంతోషంగా జీవిస్తున్న భారతదేశంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టేలా ఉగ్ర దాడికి పాల్పడిన వారు, వారి వెనుక ఉన్నది ఎంతటి వారైనా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

శ్రీనివాస్‌నగర్ స్కంద హిల్స్‌లో...

సికింద్రాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్తః పర్యాటక స్వర్గధా మం జమ్మూకశ్మీర్ పహెల్గాంలో ఉగ్రవాదులు మంగళవారం సృష్టించిన నమేధంలో ప్రాణాలు కోల్పోయిన అమాయక టూరిస్టుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ శ్రీనివాస్‌న గర్ స్కంద హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుడు ఎం ఎన్ రావు ఆధ్వర్యంలోసభ్యులు క్యాండిల్ వెలిగించి అశ్ర నివాళి అర్పించారు. కాలనీకి చెందిన వారు కుటుంబ సభ్య లతో పాటు హాజరై వారి సానుభూతిని తెలిపారు. వారివారి కుటుంబాలకు ప్రభుత్వాలు అండగా ఉండాలని కోరారు. అమాయక టూరిస్టుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడులకు కేంద్ర ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

ముషీరాబాద్ వరిధిలో...

ముషీరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులపై దాడిచేసి, 26మంది అమాయకుల మృతి కారణమైన ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలతో కలసి ఉగ్రదాడిలో మృతిచెందిన పర్యాటకులకు నివాళుల ర్పించారు. అమాయకులపై దాడిచేయటం హేయమైన చర్య గా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో లింగం గౌ డ్, నర్సింగ్‌యాదవ్, మల్లేష్‌గౌడ్, శివరామకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాడిక్కడ రఘువరన్ టవర్స్‌లో

సైఫాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడి మతంపైన జరిగింది కాదని, మానవత్వంపై జరిగిన దాడిగా పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. శుక్ర వారం నాడిక్కడ రఘువరన్ టవర్స్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ ప్రముఖులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సంస్కర్త అమృత కుమార్‌జైన్, నవభారత నిర్మాణ సంస్థ అధ్యక్షుడు సురేపల్లి రవికుమార్, ఆనంద్‌శర్మ, నవీన్‌శర్మ, తరుణ్ మాట్లాడుతూ కశ్మీర్‌లో జరుగుతున్న అభద్రతాభావాన్ని చూసి పాకిస్తాన్ ముష్క రులు అమాయకులైన పర్యాటకులపై పాశవికంగా దాడి చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.

వివేకానంద నగర్ కాలనీలో...

వివేకానందనగర్ కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : కాశ్మీర్‌లోని పహల్గములో పర్యాటకులపై జరిగిన దారుణమై న ఉగ్రవాద దాడిని ఖండిస్తూ శుక్రవారం వినాయక పార్క్ వివేకానంద నగర్ కాలనీ నుండి వివేకానంద విగ్రహం వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్డు వరకు కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు స్థానిక నాయకులు ప్రజలతో కలిసి కొవ్వొత్తుల రాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ పహ

నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి

లామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడి గుండెను చీల్చిన దారుణమని పేర్కొన్నారు. పహల్గామ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి కేవలం సానుభూతి చూపడం సరిపోదనీ, మనం జవాబు దారులుగా మారాలనీ పిలుపు నిచ్చారు. మనమంతా ఏకతాటిపై నిలబడ్డప్పుడు, దేశ శత్రు వులకు మన బలం అర్థం అవుతుందనీ మన కొవ్వొత్తులు కేవలం వెలుగులు కాదు అవి భయాన్ని దహించే అగ్ని కావాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, రౌతు మోహ న్ రావు, బి. కరుణాకర్ రావు, కె.వి. రావు, శ్రీధర్ రావు, జు వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, మాధవరం రఘు, పల్లపు బాబు, కొండల్ రావు, తీగల కృష్ణారావు, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్ చారి, జి అనిల్ కుమార్, విద్యా సాగర్, యశ్వంత్, మాధవి రెడ్డి, రాధా, లక్ష్మీకాంతమ్మ, శైలజ, అవనిక తదితరులు పాల్గొన్నారు

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో దేశానికి అండగా నిలుస్తాం

-బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో దేశానికి అండగా నిలుస్తామని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాం కు ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్. రాంబాబు తెలిపారు. పహల్గామ్‌లో జరిగిన క్రూర మైన ఉగ్రవాద దాడి బ్యాంకు ఉద్యోగులను తీవ్రంగా దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఈ భయంకరమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పహల్గామ్‌లో అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడులను ఖండి స్తూ హైదరాబాద్, కోఠి, బ్యాంకు స్ట్రీట్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేష న్ నిరసన ప్రదర్శన నిర్వహించింది. వందలాదిమంది బ్యాంకు ఉద్యోగులు ప్లకార్డులు చేతబూని ఉగ్రవాదం నశించాలి, శాంతిని కాపాడాలి, ఉగ్రవాదులను కఠినం గా శిక్షించాలని పెద్దఎత్తున నినాదాలు చేసి, కొవ్వ త్తులు వెలిగించి బాధితులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ ప హల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి

కోఠి,బ్యాంక్ స్ట్రీట్‌లో కొవ్వత్తులు వెలిగించి బాధితులకు నివాళులర్పిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

బ్యాంకింగ్ వర్గాలకు తీవ్ర దుఃఖం,కోపాన్ని కలిగించిం దని అన్నారు. ఈ దాడిని నాగరిక సమాజంపై ఒక మచ్చగా అభివర్ణిస్తూ, బాధ్యులను త్వరగా మరియు కఠినంగా శిక్షించాలని అయన కోరారు. ఈ ప్రదర్శ నలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ బ్యాంకు ఎంప్లాయిస్ ఫె డరేషన్ అధ్యక్షులు టి. రవీంద్రనాథ్, సంయుక్త కార్య దర్శి పి.వి. కృష్ణ రావు, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, ఉదయ్ భాస్కర్, అజయ్ కుమార్, ఏఐ బిఓఏ ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్ పాల్గొన్నారు.

ప్రగతి స్కూలా.. మజాకా..

-పార్క్ స్థలం దర్జాగా వాడకం..
-వాకింగ్ ట్రాక్‌గ్రేట్స్ ధ్వంసం..
-నిరుపయోగంగా స్విమ్మింగ్ పూల్...

నిజాంపేట్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

ప్రగతి నగర్ నందు సర్వేనెంబర్ 178, 179 నందు దాదాపు రెండు ఎకరాల పైచిలుకు స్థలంలో పార్క్ ఉండేది. కానీ ప్రగతి సెంట్రల్ పాఠశాల వారు పార్కు స్థలాన్ని దశాబ్ద కాలంగా సొంత స్థలం లాగా ప్లే గ్రౌండ్, బస్సులు, టూ వీలర్స్ పార్కింగ్‌గా వాడకంపై గత 2021లో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయగా అప్పటి కమిషనర్ పార్క్ స్థలానికి కాంపౌండ్ వాల్, వాకింగ్ ట్రాక్, గేటు పెట్టడం జరిగింది. కానీ గత సంవత్సర కాలంగా మళ్లీ ప్రగతి సెంట్రల్ స్కూల్‌కు చెందిన బస్సులు, టూ వీలర్స్ పార్క్ చేసుకోవడమే కాకుండా, గతంలో కమిషనర్ గోపి అభివృద్ధిలో భాగంగా గేటు, వాకింగ్ ట్రాక్ వేసి అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్ మొత్తం ధ్వంసం చేయడమే కాకుండా పార్కులో మొత్తం మట్టితో నింపారు. మళ్లీ అక్రమ పార్క్ నందు ప్రగతి సెంట్రల్ స్కూల్ వాహనాలు పార్క్ చేస్తున్నారు. మెయిన్ గేటు

దర్జాగా పార్క్ స్థలాన్ని వాడేస్తున్న ప్రగతి సెంట్రల్ స్కూల్

విరగొట్టడంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత నిజాంపేట కమిషనర్ తక్షణమే అక్రమంగా పార్కును వినియోగించుకుంటు న్న ప్రగతి సెంట్రల్ స్కూల్ పై చర్యలు తీసుకొని, పార్కు అభివృద్ధి చేయాలనీ కోరారు. సిమ్మింగ్ పూల్‌ను వాడకంలోకి తేవాలని, పార్కులు అన్యాక్రాంతం కాకుండా కమిషనర్ కనీస చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎల్ల స్వామి, అరుణ్ రావు, మధు, శివ కురుమూర్తి, రాజు, రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో తెలుగువారి శాస్త్రీయ కూచిపూడి నృత్యం

-వరల్డ్ రికార్డ్స్ ప్రశంసాపత్రాలతో ప్రవాహంలా విజయోత్సవసభ ప్రహసనం

నాంపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

తెలుగువారి సొంతమైన శాస్త్రీయ కూచిపూడి నృత్యం ప్రాంతాన్ని, దేశాన్ని హద్దులుదాటి అంతర్జాతీయం పేరుప్రఖ్యాతులు సాధించి విరాజిల్లడమే కాకుండా ప్రపంచంలో ప్రతిష్టాత్మక గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో చెరగని స్థానం సాధించుకొంది. ఇందుకు ప్రఖ్యాత జాతీయ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ సాహసోపేతంగా ముందుకువచ్చి విజయం సాధించి తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని మరోసారి విశ్వవ్యాప్తం చేయడం విశేషం. భారత్ ఆర్ట్స్ అకాడమీ 24 డిసెం బరు 2023 సాయంత్రం హైదరాబాద్‌లోని సువిశాల బాలయోగి స్టేడియంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 400 మంది కూచిపూడి నాట్యగురు వులు తమ 4218 మంది కూచిపూడి శిష్య కళాకారు లతో ఒకేసారి అంతా కలిసి ఏకధాటిగా 15 నిముషాల సేపు కూచిపూడి జనుత శబ్దం అంశాన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ఆ ప్రదర్శనకు ముఖ్యఅతిథు లుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, దనసరి అనుసూయ సీతక్క తదితర విశిష్ట అతిథులు, అసంఖ్యాక ప్రేక్షకుల సమక్షంలో అత్యంత అద్భుతంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శిం చి కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శింపజేసిన భారత్ ఆర్ట్స్ అకాడమీ పేరును గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదుచేసినట్లు వేలాదిమంది సమక్షంలో ప్రకటించి సదరు పత్రాన్ని ముఖ్యఅతిథుల చేతులమీదుగా సంస్థ

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందుకుంటున్న కూచిపూడి నాట్యగురువులు, కళాకారులు

అధ్యక్ష కార్యదర్శులు లయన్ డా. కె.వి.రమణారావు, లయన్ లలితారావులకు అందజేసిన విషయం విదిత మే. ఇటీవలే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుండి సం బంధిత ఒరిజినల్స్ అందుకొని బొగ్గులకుంట తెలం గాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామా నుజారావు కళామందిరంలో లయన్ కె.వి.రమణా రావు, లలితారావుల నిర్వహణలో ఆనాటి రికార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న కూచిపూడి కళాకారులు, నాట్యగురువులతో అంగరంగవైభవంగా విజయోత్సవ సభ గొప్ప వేడుకగా నిర్వహించి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ప్రముఖులు కాల్వ సుజాత, కోలేటి దామోద ర్‌గుప్తా, డా. పసుమర్తి శేషుబాబు, పసుమర్తి వెంకటే శ్వరశర్మ, జ్యోతిరెడ్డి, పసుమర్తి శ్రీనివాసశర్మ, చింతా శివ ఆదినారాయణ తదితరుల చేతులమీదుగా గురువు లకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ జ్ఞాపికలు, కళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కూచిపూడి కళాకారులు వివిధ అంశాలతో కూచిపూడి నృత్యప్రదర్శనలతో వీక్షకులకు కనువిందు కావించారు.

మానవ వనరుల అభివృద్ధి చేస్తే అక్షరాస్యత పెంపు సాధ్యం : ప్రొఫెసర్ పురుషోత్తమ్

చిక్కడపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

మానవ వనరుల అభివృద్ధి విషయంలో సంచార పాఠశాలల ఏర్పాటు ద్వారా గ్రామాలలో అక్షరాస్యత పెంచవచ్చని తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తమ్ అన్నా రు. ముఖ్యంగా వికసిత్ భారత్ పబ్లిక్,రైతులు , యువత ,మహిళలు అంశాలపైనే ఆధారపడి ఉంటుందని, వాతావరణ మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ రంగం లో రావల సిన మార్పులు ఆర్థిక సహకారం వంటి అంశాలుంటాయన్నారు. మానవ వనరుల నాణ్యతను పెంచుకున్నట్లయితే పెరుగుతున్న జనాభా దేశానికి సమస్య కాదన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో జరుగుతున్న సెమినార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నర్సయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కమ్యునికేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారామ్ అధ్యక్షతన వికసిత్ భారత్ 2047 అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు జరిగింది. నేటికి కూడా ఎలక్ట్రానిక్, పెట్రోల్, బంగారం వంటి వాటిని దిగుమతి చేసుకుంటూనే ఉన్నామని, చైనా వంటి దేశాలకి వలస వెళ్లడం వంటివి జరుగుతున్నాయన్నారు. సిటీ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మ ణ్ గౌడ్ మాట్లాడుతూ. వికసిత్ భరత్ 2047 సాధించడానికి విద్యకు ప్రాధాన్యత, మహిళా

రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తమ్‌ను సత్కరించిన దృశ్యం

సాధికారత , ఇండస్ట్రీ అకాడమీ , ఉన్నత విద్యలో నైపుణ్యాలు ప్రాధాన్యం వంటి అంశాల్లో విస్తృతమైనవన్నారు. ప్రొఫెసర్ శ్రీనివాస్, అంబేద్కర్ విద్యా సంస్థల జాయింట్ సెక్రటరీ శ్రీ పి.వి.రమణకుమార్, డైరెక్టర్ ప్రొఫెసర్ వై విష్ణు ప్రియ, , కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ మట్ట , కన్వీనర్ డా. వెంకటరమణ , అధ్యాపకులు డా. మధుకర్ , నవ్య, డా శ్రీధర్ , శెనిక్ , ఇతర కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని జాతీయ గీతంతో దిగ్విజయం గా ముగించారు.

బండ్లగూడ కార్పొరేషన్‌లో బిఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నాం

- కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు

నార్సింగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

బండ్లగూడ జాగీర్‌లో బిఆర్ఎస్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నామని కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం బండ్ల గూడ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలిగా జి.శాంతి నాయక్‌ను, అధికార ప్రతినిధిగా పి.మహేష్‌ను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి కార్తిక్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రంను అందజేసి, అభినందించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ కార్పొరేషన్‌లో ఉన్న పాత, కొత్త నాయకులందరిని కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తామన్నారు

సివిల్స్‌లో ర్యాంకులు సాధించటం అభినందనీయం

అనలాగ్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట



ఐదవ ర్యాంకు సాధించిన ఆకాష్ గార్గ్‌ను సత్కరిస్తున్న శ్రీకాంత్ విన్నకోట

ముషీరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఇటీవల ప్రకటించిన సివిల్స్ ఫలితాలలో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించటం అభినందనీయమని అనలాగ్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీకాంత్ విన్నకోట కొనియాడారు. శుక్రవారం సివిల్స్‌లో ఆల్‌ఇండియా ఐదవ ర్యాంక్ సాధించిన ఆకాష్ గార్గ్‌ను ఇందిరాపార్కు చౌరస్తాలోని కార్యాలయంలో ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సివిల్స్‌లో ర్యాంకు సాధించటం అంత తేలిక విషయం కాదని, దానికి ఎంతో కృషి, పట్టుదలతో పాటు మంచి అధ్యాపకుల ప్రోత్సాహం కూడా అవసరమని అన్నారు. అనలాగ్ ఐఏఎస్ అకాడమీ ద్వారా 90 మందికి పైగా ఆల్ ఇండియా ర్యాంకులు సాధించటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి : ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఈనెల 27వ తేదీ వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ముషీరాబాద్ నుండి భారీగా పార్టీ శ్రేణులు తరలి రావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో రజతోత్సవ సభకు సంబంధించి ముషీరాబాద్‌లోని వివిధ డివిజన్ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. రజతోత్సవ వేడుకలలో భాగంగా ఆరో జు ప్రతి డివిజన్‌లో గులాబీ జెండాలు ఎగురవేయాలని సూచించారు. ప్రతి డివిజన్‌కు పది బస్సులు కేటాయించామని, ముషీరాబాద్ నుండి ఫలో వరంగల్ సభకు బీఆర్ఎస్ కుటుంబసభ్యులు ఐదు వేలమందికి పైగా తరలి వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బాధ్యత తీసుకుని ప్రతి పోలింగ్ బూత్‌నుండి కార్యకర్తలు తరలి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఆరు డివిజన్‌ల అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను, సూచనలను, విన్నపాలను ఎ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

మ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, సీనియర్ నాయకులు ఎర్ర హరిబాబుయాదవ్, పెంటారెడ్డి, రెబ్బ రామారావు, ముఠా నరేష్, ఆరు డివిజన్‌ల అధ్యక్షులు వై.శ్రీనివాస రావు, శ్రీధర్‌రెడ్డి, బల్లా శ్రీనివాసరెడ్డి, రాకేష్‌కుమార్, శంకర్ ముదిరాజ్, వల్లాల శ్యాంయాదవ్, మీడియా ఇన్ చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, సీనియర్ నాయకులు బింగి నవీన్, మాధవ్, ఆకుల అరుణ్‌కుమార్, శ్రీనివాస్‌గుప్తా, సుధాకర్‌గుప్తా, శివముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దోమలను నిర్మూలిద్దాం మలేరియాను అరికడుదాం

- జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ డాక్టర్ వెంకట్ పిలుపు

హైదరాబాద్,ఏప్రిల్ 25,ప్రభాతవార్త:

దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా భయంకరమైన మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, బోదకాలు మరియు చికెన్ గున్యా వ్యాధులు వ్యాపిస్తాయని, వ్యాధి బారిన పడిన రోగులు అనారోగ్యానికి గురై, మానసికంగా ,ఆర్థికంగా కృంగి నష్టపోతారని, ఈ వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యంతో నిర్మూలించవచ్చని జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె వెంకట్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ర్యాలీ నిర్వహించగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలు వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మురికి కాలువల లో చెత్తాచెదారం తొలగించి మురుగునీరు పారే విధంగా చూడాలని, పనికిరాని సీసాలు డబ్బాలు రబ్బరు టైర్లు వాటర్ కూలర్స్ మరే ఇతర పాత్రలైనా సరే నీరు నిలువ లేకుండా చూడాలని వాటిలో నీరు నిలిచిన వారం రోజులలో దోమలు గుడ్లు పెట్టి పెరిగే అవకాశం ఉందని, కనీసం వారానికి ఒకసారి నీరు నిలువ ఉన్న పాత్రలను ఖాళీ

మలేరియా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న వైద్యాధికారి డా.వెంకట్

చేసి ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పాల్గొనిన సిబ్బందికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీధర్, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, డివ్యూటీ మీడియా అధికారి ఏ అంజయ్య గౌడ్, ఆరోగ్య విస్తరణ అధికారి ఆంజనేయులు మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల అంతం పడతాం : రామకృష్ణ

కంటోన్మెంట్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న బిజెపి శ్రేణులు రామకృష్ణ

కంటోన్మెంట్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త: ఉగ్రవాదం అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ తెలిపారు. జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రవాద చేతుల మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ గురువారం రాత్రి కంటోన్మెంట్ ఏఒసి సెంటర్ నుంచి పికెట్ చౌరస్తా మీదుగా కాగడాల ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై ఉగ్రవాదం నసించాలి, తీవ్ర వాదులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. 370 ఆర్టికల్ రద్దు చేసిన తరువాత జమ్మూ కాశ్మీర్‌లో ఊపిరి పీల్చుకున్న తరుణంలో ఇలాంటి ఘటనలు జరుగడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, కో-కన్వీనర్ సతీష్, సీనియర్ నాయకులు కిరణ్,రాజ్ మల్లేశ్, శ్రీకాంత్, నాగభూషణం రెడ్డి, విజయ్, అరుణ్, శ్రావణ్, సచిన్, రాఖేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : జంపనప్రతాప్

1వ వార్డు బోయిన్‌పల్లిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను బోర్డు సిఈఒ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటామని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన(ప్రతాప్ తెలిపారు. శుక్రవారం 1వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఆర్య సమాజ్ వద్ద బోర్‌వెల్ పాడై సంవత్సరం కావస్తున్నా మరమ్మత్తులకు నోచుకోలే దని, విద్యుత్ మోటర్లు బిగించి పైప్‌లైన్ కనెక్షన్లు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆయన దృష్టికి తె చ్చారు. అదే విధంగా న్యూ సిటీ కాలనీలో నాలా స్లాబ్ విరిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను సిఈఒతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

బిఆర్ఎస్ జెండా చేతపట్టు, రజతోత్సవ సభ బాట పట్టు

- కుకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ జెండా చేతపట్టుకొని రజతోత్సవ సభ బాటపట్టిఫలో వరంగల్ సభకు భారీగా తరలి రావాలని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ జెండాకు వందనం సమర్పించి వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే రజతోత్సవసభకు నియోజకవర్గంలో జనసమీకరణ, బస్సుల రూట్ మ్యాప్‌కో ఆర్డినేషన్ చేయడం కోసం సతీష్ అరోరా ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివిజన్లకు ఓల్డ్ బోయినపల్లి భోగాది దినేష్ నాయుడు, బాలానగర్ టి. వీరాంజనేయ చారి, బొట్టు విష్ణు, ఫతేనగర్ మొలుగు తిరుపతి రావు, శ్రీనివాస్, మూసాపేట ఇ సర్వేశ్వరరావు (నాని), అల్లాపూర్ రావెల్ షా, బాలాజీ నగర్ పాతూరి గోపి, కెపిహెచ్‌బీ జన్ను సాయి శ్రీనివాస్, కూకట్‌పల్లి బి సురేష్ కుమార్, బేగంపేట రాధాకృష్ణలను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వాగు నుంచి వస్తున్న దుర్వాసన సమస్యను పరిష్కరించాలని వినతి

మణికొండలోని పండెన్ వాగు నుంచి వస్తున్న దుర్వాసన సమస్యను తొలగించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న స్థానికుల దృశ్యం

నార్సింగి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పండెన్ వాగు నుంచి వెలువడుతున్న దుర్వాసన సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానికులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పండెన్ వాగు వలన వర్షాకాలంలో వరద సమస్య, వేసవి కాలంలో దోమలు, దుర్వాసన సమస్య పెరుగుతుందని, దీన్ని శాశ్వతం పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యేను కోరామన్నారు. వాగులో చెత్త వేయకుండా, పైన శ్లాబు వేయాలని, ఈ వేసవిలోనే పేరుకుపోయిన బురద, చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ వాగు నుంచి వెలువడుతున్న దుర్వాసనతో వాగు పరీవాహక ఇళ్లు, అపార్టుమెంట్లలోని ప్రజలంతా నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యను తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందించి మణికొండ మున్సిపల్ కమీషనర్‌కు ఫోన్ చేశారని, శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే స్పందన పట్ల ట్రైల్స్ విల్లాస్, వాగు పరివాహక ప్రజలంతా ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఎంపీ శైలజ,పనబాక లక్ష్మిలకు ఆహ్వానం : మోహన్

హర్యాన ఎంపీ శైలజ, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మిలకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కాంగ్రెస్ నేత మోహన్

అడ్డగుట్ట,ఏప్రిల్ 25 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నార్త్ లాలాగూడలోని వీర హన్‌మాన్ దేవాలయంలో వచ్చే నెల 22న జరిగే హన్‌మాన్ జయంతి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఏఐసిసి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు,హర్యాన ఎంపీ శైలజా, కేంద్ర మాజీ మంత్రి, టీటీడీ బోర్డు మెంబర్ పనబాక లక్ష్మిలకు కాంగ్రెస్ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎం.మోహన్, ఆర్.సుందర్ రాజన్ వెంకటేశ్ యాదవ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి అభినందనలు తెలిపారు.

మోండా డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి : కొంతం దీపిక

మనోహర్ థియేటర్ పరిసర ప్రాంతాల్లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. శుక్రవారం ఆమె మనోహర్ థియేటర్,రెజిమెంటల్ బజార్, నాలా బజార్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ చంద్రశేఖర్, బిజెపి నాయకులు కల్పన, బాలేశ్వరీ, శ్రవంతి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన వరంగల్ బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించే రజతోత్సవ సభలో ప్రతి కార్యకర్త, నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, శంభీపూర్ క్రిష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన, వార్డులలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వచ్ఛందంగా లక్షలాదగా తరలి వెళ్దాం. మన ఇంటి పార్టీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించుకున్న పార్టీ, ఇంటింటికి ఒక్కొక్కరుగా బయలుదేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు 25 ఏళ్ళ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను, ఆటు పోట్లను ఎదుర్కొని నేడు తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. గులాబీ జెండా తెలంగాణ ప్రజలకు అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్రానికి అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పటికైనా స్వీయ రాజకీయ ఆస్తిత్వమే శ్రీరామ రక్ష అని తెలిపారు.

సెల్ వెల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:

సెల్ వెల్ ఫౌండేషన్ పేద ప్రజలకు అండగా ఉంటూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమం చేపట్టడంతో పాటు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్‌లను అందించడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కెపిహెచ్‌బి కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆలయ చైర్మెన్ చెరుకు కుమారస్వామి ఆధ్వర్యంలో సెల్ వెల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుబ్బారావు సహకారంతో నిర్వహించిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు కుట్టు శిక్షణ కార్యక్రమంలో కుట్టిన పలు వస్త్రాలను నూతన డిజైన్ డ్రెస్ లను పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, మిషన్లను అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు బొడ్ల గోపాల కృష్ణ, కృష్ణమూర్తి, స్థానిక నాయకుడు కచిన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సమాజంపై అవగాహన పెంచుకోవాలి

-ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ కుమార్, లోకసభ సభ్యుడు జి.వంశీ కృష్ణ, ఎమ్మెల్యే జి.వినోద్‌కుమార్ తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

వైజ్ఞాన్యాన్ని పెంచుకుని ముందుకు సాగితే వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.కుమార్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో వికసిత్‌భారత్ అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. బెల్లంపల్లి లోకసభ సభ్యుడు జి.వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు డీగ్రీలతో పాటు నైపుణ్యాలు పెంచుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. దేశీయ స్తూల ఆదాయంలో జీడీపీని పెంచి యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ విద్యా సంస్థల సెక్రటరీ, ఎమ్మెల్యే జి.వినోద్ వినోద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం 1973 నుండి నిరంతరం కోర్సులను మొలిక సదుపాలను పెంచుకుని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ బి.సుధాకర్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొ. లింబాద్రి,అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ విష్ణుప్రియ, ప్రిన్సిపల్ డా. మట్టా శేఖర్, డా. అశోక్, ప్రొ, సుధాకర్‌రెడ్డి, మధుకర్, రమణ, డాక్టర్ విజయేందర్ తదితరులు పాల్గొన్నారు

ఉగ్రదాడిని ఖండించిన ఎఫ్‌టిసిసిఐ తెలంగాణ పరిశ్రమల సంఘాలు

సమావేశంలో పాల్గొన్న సురేష్‌కుమార్, రవికుమార్, కె.కె.మహేశ్వరి తదితరులు ప్రతినిధులు

నాంపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పర్యాటకులపై జరిగిన హేయమైన ఉగ్రదాడిని హైదరాబాద్‌లోని ప్రాచీన వాణిజ్య సంస్థ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎఫ్‌టిసిసిఐ, తెలంగాణ పరిశ్రమల సంఘాలు తీవ్రంగా ఖండించి బాధితులకు వారి కుటుంబాలకు సంఘీభావాన్ని ప్రకటించాయి. ఈమేరకు రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐలోని సురానా ఆడిటోరియంలో ఈరోజు జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ దాడిని నిర్ద్వాక్షిణ్యంగా ఖండిస్తూ దోషులకు తగినశిక్ష విధించాలనే ధృడ నిశ్చయంతో ఉన్న కేంద్రప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించి ముందుగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోలోయిన వారికి రెండునిముషాల మౌనప్రార్థనతో నివాళులర్పించారు. దేశంలో తొలిసారిగా తెలంగాణకు చెందిన అన్ని పారిశ్రామిక సంఘాలు ఒకేవేదికపై సమావేశమై ఈ దాడిని సామూహికంగా ఖండించడం గమనార్హం. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు కె.సుధీర్‌రెడ్డి ,ఈ దాడి భయాన్ని, అస్థిరతను సృష్టించాలనే ప్రయత్నమని, ఇది కాశ్మీర్ శాంతిప్రక్రియను అడ్డుకుంటోందన్నారు. ఎఫ్‌టిసిసిఐ ఉపాధ్యక్షులు కె.కె.మహేశ్వరి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటిరూపాయల పరిహారం ప్రకటించడం విలువైన మానవీయ చర్యని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌టిసిసిఐ మాజీ అధ్యక్షుడు అనిల్ అగర్వాల్ ,జీడిమెట్ల పరిశ్రమల సంఘం మాజీ అధ్యక్షుడు సి.కృష్ణ ,క్రెడాయ్ హైదరాబాద్ ప్రతినిధి మనోజ్ కుమార్ అగర్వాల్ దుబాయ్, , చర్లపల్లి మరిశ్రమల సంఘాధ్యక్షుడు గోపాలరావు, పైబర్‌గ్లాస్ పరిశ్రమల సంఘాధ్యక్షుడు నారాయణరెడ్డి, ఎఫ్‌టిసిసిఐ సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్.రవికుమార్ పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటి జె.ఎ.సి. ఆవిర్భావం

నాచారం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ముస్లిం మైనార్టీ హక్కుల సాధన కోసం మాతనంగా ముస్లిం మైనార్టీ జేఏసీ నాచారంలో శుక్రవారం ఆవిర్భవించినది.ఈ మేరకు నాచారంలోని బిఎస్ఏ కార్యాలయ ఆవరణం అతిర్భావ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నల్లారాధాకృష్ణ నూతన జేఏసీని అభినందించారు. ముస్లిం మైనారిటి జేఏసీ నాయకులు మహ్మద్ సిద్దిక్ (పొను) ఆద్వర్యంలో జరిగిన ఈ కర్యక్రమానికి ముఖ్య అతిధిగా నల్ల రాధా కృష్ణ హాజరై మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన దాడిని ముక్తు కంటంతో ఖండించారు. చనిపోయిన మృతుల ఆత్మకు శాంతి కలుగాలని మౌనం పాటించారు. పాకిస్తాన్ దుర్మార్గపు చర్యను ఖండించారు. హిందు ముస్లిం బాయి బాయి అని నినదించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఆషు, ఎండీ ఖాదర్, ఉలేదా, ఎండీ గౌస్, ఫరుఖ్, ఖాదర్, ఎండి అన్వర్, సాజిద్, సజ్జున్, ఎండి, ఇలియాస్, వహెబ్, ఖలీమ్, అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

ఓయూలో పార్ట్ టైం అధ్యాపకుల వంటావార్పు

నిరవధిక సమ్మెలో పాల్గొన్న పార్ట్‌టైం లెక్చరర్లు

తార్నాక, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :

తెలంగాణ వచ్చినాక, ప్రజా పాలన అని చెప్పబడుతున్న పాలనలో తరగతి గదిన బోధించే యూనివర్సిటీ అధ్యాపకులు రోడ్లపైన వండుకుని తినే స్థితిలోకి తేవడం శోచనీయమని పలువురు నేతలు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు అందరూ తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అడ్మిని స్ట్రేటివ్ బిల్డింగ్ ముందు శుక్రవారం వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేక సంవత్సరాలుగా యూనివర్సిటీలచే శ్రమ దోపిడికి గురైన తమకు, కనీసం జీవో నెంబర్ 21 లో కూడా వెయిటేజ్ ఇవ్వకపోవడం శోచనీయమంటూ, అతి తక్కువ వేతనానికి పనిచేసి, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా బజారున పడేయాలని చూస్తున్న యూనివర్సిటీ మరియు ప్రభుత్వ విధానాలను వ్యతిరేస్తూ వ్యతిరేకిస్తూ ఈ కార్యక్రమానికి వివిధ ప్రజాసంఘాల, పార్టీల నాయకులను, ప్రొఫెసర్లను ఆహ్వానించారు.తమకు వెంటనే యూనివర్సిటీల సూపర్ న్యూమోరిస్ కోటాతో ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్స్ పోవాలని విజ్ఞప్తి చేస్తూ నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.నాలుగో రోజు సమ్మెకు ప్రొఫెసర్ చింతా బట్ల శ్రీనివాస్, టిఎన్ఎన్ అధినేత పృధ్వీరాజ్ యాదవ్, బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్, రుద్రవరం లింగస్వామి, గాదే వెంకట్, డప్పు వెంకట్, రాజేష్, ఉదయ్, ప్రజాపతి సత్యనారాయణ, సురేష్, దర్శనం జాన్ తదితరులు మద్దతు తెలుపుతూ న్యాయమైన డిమాండ్ పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉండి న్యాయం చేకూర్చాలని తెలిపారు. సుదీర్ఘకాలం ప్రభుత్వాలు నోటిఫికేషన్ పట్ల దృష్టి పెట్టని కారణంగానే ఇర్రెగ్యులర్ అపాయింట్‌మెంట్స్ నెలకొన్నాయని, ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని వివరించారు.

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి

కొవొత్తులతో ర్యాలీ నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ నిర్వహణలో గాన సభ ప్రాంగణం లో శుక్రవారం సాయంత్రం జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో ఉగ్రదాడి లో మృతి చెందిన 28 మంది పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పలువురు కళా కారులు వివిధ రంగాలకు చెందిన వారితో పాటు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్థన మూర్తి మాట్లాడుతూ మతం పేరిట మారణ హోమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి: మహమ్మద్ షకీల్

ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తున్న మాహమ్మద్ షకీల్, కిషన్ సింగ్ తదితరులు

మలక్ పేట,ఏప్రిల్ 25, ప్రభాతవార్త : కాశ్మీర్ పహెల్ గవ్‌లో అమాయక ప్రజలను చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాహమ్మద్ షకీల్ పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేట అంబేద్కర్ విగ్రహం వద్ద ఓల్డ్ మలక్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ క్యాండిల్స్ తో ర్యాలీ నిర్వహించి మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చడం పిరికి పంద చర్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ సింగ్, నాయకులు రాహుల్ సింగ్, షాహిద్ ఖాన్, విగ్నేష్, సుంక శాల సంపత్ మాదిగ, మెట్టెల శ్రీనివాస్, అనిల్ కుమార్, శ్రీకాంత్ ఇతరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య: కార్పొరేటర్ భాగ్యలక్ష్మీ

శాలివాహన నగర్ లో క్యాండిల్ ర్యాలీ ని నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు

మలక్ పేట ,ఏప్రిల్ 25, ప్రభాతవార్త: అమాయక ప్రజలపై ఉగ్రవాదులు దాడి చేసి హతమార్చడం పిరికి పంద చర్య అని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. కాశ్మీర్ పెహల్ గావ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శాలివాహన నగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో ఆమె పాల్గొని ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాశ్మీర్ ప్రాంతంలో శాంతి మరియు సాధారణ స్థితిని దెబ్బతీసే లక్ష్యంతో ఉగ్రవాదులు దాడి చేశారన్నారు. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన నగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు రామాచారి, కార్యదర్శి, కమలాకర్ యాదయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బి జి రెడ్డి, నరసింహ, వెంకట్ రెడ్డి, రాజు, శ్రీనివాస్, సంతోష్, మల్లేష్ , పరశురాం తదితరులు పాల్గొన్నారు.

29న ఇందిర పార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయండి

-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు టాప్రా" పిలుపు

నేరేడ్ మెట్, ఏప్రిల్ 25.ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా, తమ డిమాండ్ లను ప్రభుత్వం దృష్టికి తేవడానికి కార్యాచరణ చేపట్టడం జరిగిందని ప్రముఖ సంఘ సేవకులు బాల గంగాధర్ రావు పేర్కొన్నారు. మొదటి దశలో భాగంగా"తెలంగాణ అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్" (టాప్రా) ఆధ్వర్యంలో ఈ నెల 29 వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్‌లో మహా ధర్నా"ను నిర్వహిస్తున్నట్లు టాప్రా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ అధ్యక్షుడు వి. చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి టి. బాలగంగాధరరావులు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున మహా ధర్నాకు తరలి వచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు.

డైమండ్ చెస్ అకాడమీ ప్రారంభించిన మైనంపల్లి

నేరేడ్ మెట్, ఏప్రిల్ 25,ప్రభాతవార్త : సైనిక్ పురిలో డైమండ్ చెస్ అకాడమీనీ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు శుక్రవారం ప్రారంభించారు. అంతర్జాతీయ చెస్ క్రీడాకారులైనటువంటి దివ్య శ్రీ మాశెట్టి,అంకిత గౌడ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెస్ అకాడమీ ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మంచి వాతావరణంలో చెస్ నైపుణ్యతను పెంచుకోవడానికి క్రీడాకారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి క్రీడాకారులకు సౌకర్యాలను కల్పించడంతోపాటు నైపుణ్యాలను నేర్పిస్తూ వారి క్రీడల పట్ల అభివృద్ధికి సహకరిస్తున్న అకాడమీ వారికి అభినందనలు తెలుపుతున్నాను అన్నారు. ఉత్తమమైన శిక్షణను వీరు అందిస్తున్నారు అనడానికి ఉదాహరణ వీరి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థి ఇటీవల నోబుల్ వరల్డ్ రికార్డును గుండా కార్తికేయ సాధించడం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకుల కుటుంబ సభ్యులు పల్లె రామచంద్ర గౌడ్,మేజర్ శివప్రసాద్, శీలం లింగారెడ్డి, నాగేశ్వరరావు,కార్పొరేటర్ లు స్వర్ణ రాజు,వై ప్రేమ్ కుమార్,వెంకటేష్ యాదవ్,ఎస్ఆర్ ప్రసాద్, యాది, చంద్ర శేఖర్,ఇందిరా ప్రియదర్శిని ,బాబు,సంతోష్, రామదాస్,పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాద నిర్మూలనకు అన్ని పార్టీలు ముందుకు రావాలి

కొవ్వొత్తులతో మృతుల ఆత్మశాంతికి నివాళులర్పిస్తున్న అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సన్నీకుమార్ తదితరులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: దేశంలో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళ పెకిలించాలనీ దీనికి రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు సహకరించాలని సామాజిక వేత్త, అక్షిత ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు సన్నీ కుమార్ రాపాక కోరారు. పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మృతుల ఆత్మశాంతి కోసం అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సన్నీకుమార్ మాట్లాడుతూ ముష్కర ఉగ్రవాదులు దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం అందరినీ బాధించిందని అన్నారు. ఉగ్రవాదం నుండి దేశాన్ని రక్షించుకోవడం కోసం సింహ గర్జన చేయడానికి అందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : ట్రేడర్స్ అధ్యక్షుడు వెంకటరమణ

మలక్ పేట ,ఏప్రిల్ 25 , ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ శుక్రవారం మలక్ పేట మార్కెట్లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, రైతులు, కొనుగోలుదారులు, హమాలీలు, చాట కూలీలు, ఉల్లిగడ్డ, మిర్చి, చింతపండు వ్యాపారులు, అసోసియేషన్ల సభ్యులు వేలాదిగా పాల్గొన్నారు. పాకిస్తాన్ కు, టెర్రరిస్టులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, మార్కెట్లోని వీధుల గుండా మార్కెట్ గేట్ 1 నుంచి విజయవాడ జాతీయ రహదారి మీదుగా మార్కెట్ ఎగ్జిట్ గేటు 2 నుంచి ఎంట్రన్స్ చెక్ పోస్ట్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా క్యాండిల్లు వెలిగించి మృతులకు నివాళులర్పించి, సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ మాట్లాడుతూ దశాబ్దాలుగా దేశం పైకి సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ సైనికులను, అమాయక ప్రజలను పొట్టణ బెట్టుకుంటున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, కార్యదర్శి బట్కిరి వివేకానంద్, ఉపాధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దుగ్గ జగదీష్ కుమార్, ఎం కృష్ణ, దడువై ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సత్య లింగం, ఎం. శ్యామ్ రావు, ఎక్స్ పోర్ట్ ప్రెసిడెంట్ శంకర్, వి. వెంకటేష్, మార్కెట్ మాజీ డైరెక్టర్లు వంజరి వినోద్ కుమార్, మైల రవికాంత్, వ్యాపారస్తులు బాలాజీ, టి.అనిల్ కుమార్, వెంకటేష్, ఆంజనేయులు, ట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, యాదవ్, హమాలీ సంఘం అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి రాజు, మార్కెట్ ఎస్ జిఎస్ దామోదర్, గ్రేడ్ 1 కార్యదర్శి చిలుక నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో నిరసన ర్యాలీని నిర్వహిస్తున్న ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ, దుగ్గ జగదీష్, మైల రవికాంత్, బాలాజీ తదితరులు

కొత్తపేటలో కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ప్రతిష్టకు సన్నాహాలు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, మాజీమంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ భారీ కాంస్య విగ్రహాన్ని కొత్తపేట చౌరస్తాలో త్వరలో ప్రతిష్టించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్న గణేష్‌నేత తెలిపారు. ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలి సంఘం రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం కొత్తపేట స్పైసి హబ్ హోటల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యాజించి తెలంగాణ ఉద్యమ బాట పట్టిన త్యాగమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. బడుగుబలహీన వర్గాలు, పద్మశాలీలు, చేనేత కళాకారులకు నిలయమైన కొత్తపేటలో కొండా లక్ష్మణ్ బాపూజీ భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. బాపూజీ పోరాట స్ఫూర్తిని రాబోయే తరాల గుండెలలో నింపవలసిన బాధ్యత మన అందరిపై ఉందని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో అఖిలభారత పద్మశాలి సత్రాల మార్గదర్శకులు కాశీనాథ్, బాసర అన్నసత్రం చైర్మన్ రాపోలు సుధాకర్, పద్మశ్రీ గజం అంజయ్య, సీనియర్ బిజెపి నాయకులు కర్నాటి ధనుంజయ, ప్రొఫెసర్ తడక యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, కోమటి సత్యనారాయణ, గంజి కిషన్, వర్కల సత్యనారాయణ, గడ్డం గురునాథం, పున్న శ్రీశైలం, గజం భగవాన్, కౌకుంట్ల పరశురాం, తలాటి రమేష్, గుర్రం శ్రావణ్, కౌకుంట్ల రవితేజ, గడ్డం లక్ష్మీనారాయణ, జెల్లా సూర్యకాంత్, గుర్రం విశ్వేశ్వర్, జెల్లా జగన్నాథం, రామునేత, రావిరాల సంధ్యారాణి, చెరువల్లి వర్జ లీల, చిక్కా భారతమ్మ, కర్నాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పున్న గణేష్‌నేత

అనుమతి రెండు ఫ్లోర్లు.. కట్టింది 4 ఫ్లోర్లు దానిపై మరో పెంట్ హౌజ్

-రెండు సార్లు నోటీసులిచ్చి....మామూళ్లు తీసుకొని వదిలి పెట్టిన కాప్రా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు

-మల్లాపూర్‌లో టౌన్‌ప్లానింగ్ అధికారులకు కాసులు పండిస్తున్న అక్రమ నిర్మాణాలు

ఆక్రమ నిర్మాణం

నాచారం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : జీహెచ్ఎంసీ కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి కారణంగా మల్లాపూర్ డివిజన్‌లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు వారికి కాసులు కురిపిస్తున్నాయి. సాధారణంగా రెండు నోటీసులు ఇచ్చి మూడో నోటీసు వచ్చేవరకు అక్రమ నిర్మాణా దారులు జీహెచ్ఎంసీకి రిప్లై ఇవ్వాలి కాని ఇక్కడ నోటీసులే టౌన్‌ప్లానింగ్ అధికారులకు వరంగా మారుతున్నారు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. క్షేత్ర స్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. ప్రమాదకరంగా నిర్మాణాలు జరుగుతున్నా కనీసం భాధ్యతగా వ్యవహరించడంలేదు. అనుమతులు ఇచ్చి వదిలేస్తున్నారు. అక్రమార్కులు సెలుదినాల్లో పనికానిచేస్తున్నారు. డివిజన్ పరిధిలోని కెఎల్ రెడ్డినగర్‌లో ఇటివల ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం రెండు ఫ్లోర్లకు అనుమతి తీసుకొని ఏకంగా నాలుగు ఫ్లోర్లు దానిపై మరో పెంట్ హౌజ్ వేశారు. స్థానికుల ఫిర్యాదుతో సదరు ఇంటి నిర్మాణ దారుడికి జీహెచ్ఎంసీ అధికారులు రెండు స్లార్లు నోటీసులు ఇచ్చారు. కాని ఎలంటి చర్యలు తీసుకోలేదు. ఈ లోగా అతను దర్జాగా నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నాడు.దీంతో పాటు స్థానికంగా పాత ఇండ్లపై నిర్మాణాలు చేపడుతున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎలంటి చర్యలు తీసుకోవడంలేదు. వారి వద్ద నుంచి మామ్మూలు తీసుకొని వదిలిపెడుతున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని హైకోర్టు ఆదేశాల ఉన్నా జీహెచ్ఎంసీ అధికారులు అధికారులు మాణమేషాలు లెక్కిస్తుండటం పలు అనుమానాలు రేకెత్తిస్తోంది.

పర్యాటకులపై దాడి పిరికిపందల చర్య

-బాలాపూర్ అఖిలపక్ష నేతలు

కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న పారిజాత, శంకర్‌రెడ్డి, లక్ష్మీ లక్ష్మారెడ్డి, ఎర్ర జైహింద్ తదితరులు

సరూర్‌నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: కాశ్మీర్ లోయ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిని మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్‌లో అఖిల పక్ష నాయకులు, గ్రామస్తులు ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా దాడిని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రాచీన వేణుగోపాలస్వామి దేవాలయం నుండి గణేష్ చౌక్ కూడలి వరకు ర్యాలీని నిర ్వహించారు. అనంతరం ఉగ్రవాద ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. ఈ సందర ్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి ప్రాణాలు తీయడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. ఈ పాశవిక దాడిని యావత్ దేశ ప్రజలు ఖండించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార ్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ పంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, నాయకులు తిమ్మని గిరీష్, అమ్జ బాలరాజ్, గిర్మట్టి కృష్ణంరాజుగౌడ్, ఇక్కె శ్రీనివాస్ కురుమలతో పాటు నరేందర్, నాగేశ్, కొండల్, శివకుమార్, అరవింద్, యాదగిరి, నరేష్, సందీప్, చందు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో సినియర్ సిటిజన్స్‌కు సొంత భవనం : రజితరెడ్డి

ఉప్పల్‌లో సీనియర్ సిటిజన్ భవనం పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : ఉప్పల్‌లో సీనియర్ సిటిజన్స్ కోసం సొంత భవనం నిర్మించి అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, పలువురు సీనియర్ సిటజన్స్ సభ్యులతో కలిసి భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉప్పల్ ప్రధాన రహదారిలో సీనియర్ సిటిజన్స్ కోసం సుమారు 400 గజాల స్థలంలో సొంత భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. భవనం పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నేతలు వెంకటయ్యగౌడ్, వాకిటి బుచ్చిరెడ్డి, మేకల రాంరెడ్డి, సల్ల మల్లారెడ్డి, మేకల వెంకట్‌రెడ్డి, మనోహర్, నారాయణ, పాపిరెడ్డి,.యాదిరెడ్డి, వెంకటేశం, సత్యనారాయణ, లింగారెడ్డి, ఎల్.నరసింహారెడ్డి, వర్కల రాంరెడ్డి, ప్రభాకర్, మందముల అంజిరెడ్డి, కోటేశ్వర్‌రావు, కుమారస్వామి, కాంగ్రెస్ నేతలు లింగంపల్లి రామకృష్ణ, తెల్కల మోహన్‌రెడ్డి, తిక్క ప్రకాష్, ఈగ శంకర్, తుమ్మల దేవిరెడ్డి, వెంకటేష్‌గుప్త, రాజేందర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, అనిల్‌కుమార్, రామకృష్ణ, సతీష్, మల్లేష్, మమత, రాణి పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి వైపు దృష్టి పెట్టాలి : సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో స్వయం ఉపాధి కింద నూతనంగా ఏర్పాటైన బైక్ ఇంజన్ క్లినిక్ వర్క్ షాపును గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం ఉపాధి సృష్టించుకొని యువత ముందుకు సాగాలని అన్నారు. కాగా వృతిపరమైన కారణాలతో గాయపడిన ఇద్దరికి రూ.25 వేల చొప్పున మెకానిక్ అసోసియేషన్ అందించిన ఆర్థిక సాయాన్ని సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఎనుగుల అనిల్ యాదవ్, నాయకులు మేకల రవీందర్‌రెడ్డి, సిద్దాల బీరప్ప, జంగయ్య యాదవ్, సిద్దాల భరత్‌లతో పాటు మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

ప్రభుత్వ స్థలంలో నిర్మాణ పనులు నిలిపివేత

నిర్మాణ పనులు ఆపివేయిస్తున్న ఎమ్మార్వో జయశ్రీ

సైదాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త: సైదాబాద్ శంకేశ్వర్ బజార్‌లోని యూనియన్ బ్యాంకు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి నిర్మాణాన్ని చేపడుతుండడంతో సైదాబాద్ ఎమ్మార్వో జయశ్రీ శుక్రవారం సందర్శించి పనులను నిలిపి వేయించారు. గతంలో ఈ స్థలంలో ప్రభుత్వ స్థలమని బోర్డు ఉండేదని, అయితే కబ్జాదారులు ఆ బోర్డును తొలగించి నిర్మాణాన్ని చేపడుతున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఐఎస్ సదన్ డివిజన్ సిపిఐ ప్రధాన కార్యదర్శి షేక్ మహమూద్ ఎమ్మార్వోను కోరారు.

సత్యసాయి బాబా తార్నాక సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

భక్తులకు సత్యసాయి బాబా ఫోటోలను అందజేస్తున్న కన్వీనర్

తార్నాక, ఏప్రిల్ 25 ప్రభాతవార్త : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామి వారి ఆరాధన మహోత్సవ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలను పలు ప్రాంతాల్లో చేపడుతున్నారు. ఇందులో భాగంగా తార్నాక సమితి వారు సత్సంకల్పంతో 150 ఆటోలకు స్వామివారి స్టిక్కర్లను అంటించి, ఆటో ఓనర్లకు అమృత కలశము, స్వామివారి చిత్ర పటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమము సమితిలోని నాలుగు ప్రధాన కేంద్రములైతార్నాక మర్రి క్రిష్ణా హాల్ వద్ద, వెంకటేశ్వర స్వామి దేవాలయం, రైల్వే క్వార్టర్స్, మంగాపురం కాలనీ నందు మజ్జిగ, మంచినీరు అందజేయడం జరిగింది. సేవాదళ్ సభ్యులు అన్ని కేంద్రాలలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో నిస్వార్థంతో వారి సేవలను అందిస్తున్నారు. ఆరాధనా మహోత్సవ సందర్భంగా 500 మందికి నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న సేవాదళ్ సభ్యులందరికీ సమితి కన్వీనర్ హృదయపూర్వక ధన్యవాదాలను తెలిపి, స్వామివారు వారందరికీ ఎల్లవేళలా దివ్య అనుగ్రహ ఆశీస్సులను అందజేయాలని కోరుకున్నారు.

బోడుప్పల్‌లో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం : కమిషనర్ శైలజ

బోడుప్పల్ ఆర్ఎన్ఎస్ కాలనీలో అక్రమ కాలేజీని కూల్చుతున్న దృశ్యం

బోడుప్పల్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్ ఎన్ ఎస్ కాలనీలో విజన్ పీజీ కాలేజ్ యజమాన్యం రోడ్డును ఆక్రమించి బిల్డింగ్ నిర్మించిరాని పలువురు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి అక్రమము నిజమని తేలడంతో శుక్రవారం రోజున బోడుప్పల్ కమిషనర్ శైలజ పోలీస్ బందోబస్తు మధ్య బుల్డోజర్ తో కూల్చివేతలు చేపట్టారు. కార్పొరేషన్ లో ఎలాంటి అక్రమాలు నిర్మాణాలు చేపట్టిన తమ దృష్టికి తేవలసిందిగా విజ్ఞప్తి చేశారు . బోడుప్పల్లో అక్రమ నిర్మాణాలపై త్వరలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . కాగా కూల్చివేతలు అడ్డుకున్న వారిని పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించారు .

ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు : ఎస్. వి.ఆర్

మలక్ పేట ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఎంఇసి విభాగంలో మాస్టర్ మైండ్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ సత్తాను చాటుకున్నారని దిల్ షుక్ నగర్ జోనల్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్. వి.ఆర్, బ్రాంచ్ అకాడమిక్ ప్రిన్సిపల్ ఆంజనేయ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఇసి విభాగంలో జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో కే.గాయత్రి, బి.గౌరీష్, సహిన్ను విద్యార్థులు 500 ల మార్కులకు గాను 495 మార్కులు సాధించారని వివరించారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఎంఇసి విభాగంలో బి కౌశిక్ గౌడ్ 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించారని పేర్కొన్నారు. మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థల అత్యుత్తమ బోధనా విధానం, క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి కారణమని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు పుష్పగుచ్చలను అందజేసి అభినందనలు తెలియజేశారు.

అంతకులను కఠినంగా శిక్షించాలి:బిజెపి

కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న నుమన్‌గౌడ్, కృష్ణప్రకాష్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:

పహల్వామా దాడి చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి కమిటీ సబ్యుడు బత్తుల సుమన్‌గౌడ్, దళిత మోర్చా నాయకుడు కృష్ణప్రకాష్ డిమాండ్ చేశారు. పహల్వామాలో ఉగ్రవాద దాడిని ఖండిస్తూ, మృతులకు ఆత్మశాంతి కలగాలని కోరుతూ చైతన్యపురి డివిజన్ బిజెపి నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. హింస, ద్వేషం కంటే మన ఐక్యతే బలమైనదని నిరూ